క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిశారు. గ్రామంలో నిర్మించిన సంఘ భవనం మిగులు పనులకు రూ.5 లక్షలు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. సంఘం అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, గుడి శ్రీనివాసరెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, ఆమిదాల లచ్చిరెడ్డి, గోదల రవీందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, వంచ కనుకారెడ్డి, వీరారెడ్డి, గోగూరి మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వెంకటస్వామి

ముస్తాబాద్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి అన్నారు. మండలంలోని చిప్పలపల్లిలో డార్క్‌టులైట్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను శనివారం ప్రారంభించారు. యువత ఉన్నత లక్ష్యంతో పనిచేయాలన్నారు. కేరీర్‌పై దృష్టి సారించి ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెడు వ్యసనాలు, స్నేహలను వీడాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నిరుద్యోగ యువతకు గైడెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్జీవో చైర్మన్ తిరుపతి, విజయ్, సంపత్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: ధర్మసమాజ్ పార్టీ సంయుక్తంగా తలపెట్టిన '1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర' కరపత్రాన్ని శనివారం జిల్లా కేంద్రంలో ఆపార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు యుగయుగాలుగా అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా వీరిదే అయినా పాలన, అభివృద్ధిలో వారికి తగిన ప్రాధాన్యత లభించడం లేదని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సాధించడానికి, రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈనెల 14న రథయాత్ర ఆదిలాబాద్ నుంచి ప్రారంభమై రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కిలోమీటర్లు సాగుతుందని, యాత్ర ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీల సామాజిక, రాజకీయ జీవితాల్లో పెను మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు ఎడపల్లి బాబు, ఉల్లెందుల అరుణ్, బీమ్ కీర్తన మహారాణి, కట్కూరి లావణ్య, కొమ్ము విక్రం, ప్రకాష్, సురేశ్, మధు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఇల్లంతకుంట: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు మంద సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సావనపెల్లి మల్లేశం అన్నారు. శనివారం మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉపాధి హామీ కూలీల పని దినాలు, కూలి పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయాలని, లేకుంటే ప్రజాపోరాటంలో తామే ముందుంటామని హెచ్చరించారు. సీపీఐ ఆవిర్భవించి వంద ఏళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందని, దేశవ్యాప్తంగా పార్టీ నిర్మాణ ఉత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజు, శంకర్, ఎల్లయ్య, నరసయ్య, మల్లయ్య, బాబు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

ముస్తాబాద్: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేశ్ హెచ్చరించారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, ట్రాక్టర్లను వేగంగా, అజాగ్రత్తగా నడిపితే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు ఉండాలని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.



నట్టింట్లో కిలకిలలు

సండే స్పెషల్

- ఆహ్లాదం పంచుతున్న పక్షులు
- లవ్‌బర్డ్స్ పెంపకంపై ప్రజల ఆసక్తి
- వెరైటీ డిజైన్లలో పక్షులు, పంజరాల విక్రయాలు

సిరిసిల్లటౌన్: నట్టింట్లో కిలకిల సవ్వడులతో పక్షులు సందడి చేయడం చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతుంది. ఇంటికి వచ్చిన అతిథులను మురిపించడమే కాదు.. యజమానులకు హాయిని అందిస్తున్నాయి. అప్పట్లో పక్షిప్రేమికులు మాత్రమే ఇళ్లలో పెంచుకునేవారు. ఇప్పుడు అన్ని వర్గాలవారు పెంచుతున్నారు. గతంలో వలె పెరట్లో పెంచుకునే వీలులేని పట్టణవాసులు నట్టింట్లో, సంపన్నులైతే టెర్రాస్‌పై పెంచుతున్నారు. కాగా, విభిన్నమైన ఉపాధి లాభసాటిగా ఉండటంతో పలువురు ఈవ్యాపారంపై మొగ్గు చూపుతున్నారు.



కాక్‌టైల్ బర్డ్

పెంపుడు పక్షులపై మక్కువ

ప్రస్తుత కాంక్రీట్ యుగంలో విస్తరిస్తున్న పట్టణ సంస్కృతిలో చెట్లు, పక్షులు కనుమరుగయ్యాయి. ఉమ్మడి కుటుంబాలతో పెద్దపెద్ద ఇళ్లు ఉండే ఊర్లు పెరిగి పట్టణాలై, అపార్టుమెంట్ల కల్చర్ మొదలైంది. పచ్చదనం కాన రాక పక్షులు ఊర్లలోకి రావడం లేదు. ఇక పట్టణవాసులు పెరటి వాతావరణానికి దూరమయ్యారు. స్పీడ్ యుగంలో సాంకేతికతతో పోటీ పడుతూ బిజీ జీవితంతో మానసిక ఒత్తిళ్లకు దగ్గరవుతున్నారు. ఈక్రమంలో ఉల్లాసాన్ని పంచే పక్షులు, పెంపుడు జంతువులను పంజరాలు, బోన్లలో పెంచుతున్నారు. వాటితో కాసేపు సమయం వెచ్చిస్తూ ఉల్లాసం పొందుతున్నారు.



క్యూట్ బర్డ్స్

చూడగానే రంగురంగుల రూపాల్లో ఆకట్టుకునే రామచిలుకలు కనువిందు చేస్తున్నాయి. మార్కెట్లో రకరకాల పక్షులు లభ్యమవడంతో వాటిని పెంచుకునేందుకు ప్రజలు మక్కువ చూపుతున్నారు. సిరిసిల్లలో కొందరు చిరు వ్యాపారులు హైదరాబాద్, చెన్నై వంటి నగరాల నుంచి వీటిని తెప్పిస్తూ విక్రయిస్తున్నారు. వీటి పెంపకం సులువుకావడంతో చాలామంది క్యూట్ బర్డ్స్‌ను తమ ఇళ్లకు తీసుకెళ్తున్నారు. కొందరు వ్యాపారులు రొటీన్‌కు భిన్నంగా రంగురంగుల్లో ఉన్న ఆక్టోపస్, ఆఫ్రికన్ బర్డ్స్, ఆస్ట్రేలియన్ లవ్‌బర్డ్స్, పావురాలు, కాక్‌టైల్, రామచిలుకలు, కాక్టో, మసాకలి పావురాలతో పాటు రూ.లక్షలు విలువ చేసే మకావు పక్షులను విక్రయిస్తున్నారు. మనుషుల్లాగే మాట్లాడే ×మాకావ్× వంటి బర్డ్స్ కూడా ఆర్డర్లపై తెప్పిస్తున్నారు.

వెరైటీ బోన్లు

అందమైన పక్షులే కాదు వాటిని పెంపకానికి వెరైటీ మోడల్స్‌లో బోన్లు లభిస్తున్నాయి. స్థానిక వ్యాపారులు వివిధ రకాల పక్షులతో పాటు హైదరాబాద్ నుంచి సీమకోళ్లు, కుందేళ్లు కూడా తెప్పిస్తున్నారు. పక్షుల రంగులకు తగ్గట్లు గూళ్లు (బోన్లు) విక్రయిస్తున్నారు. పక్షుల ధరలు కూడా రూ.200 మొదలుకుని రూ.2,000 లోపు ఉండటంతో అన్నివర్గాల్లో ఆదరణ ఉంటోంది. జిల్లా కేంద్రంగా మారిన సిరిసిల్లలో పక్షులు, కుందేళ్లు, సీమకోళ్లు, లవ్‌బర్డ్స్ పెంపకంపై ఆసక్తి పెరిగింది.



ఇంటిల్లిపాదికి ఆహ్లాదం



పక్షుల పెంపకం అంటే ఇష్టం. పక్షులతో ఇంటికి అందంతో పాటు ఇంటిల్లిపాదికి ఆహ్లాదం అందుతుంది. సిరిసిల్లలో వెరైటీ బర్డ్స్, వాటిని పెంచడానికి దాణా విరివిగా అమ్ముతున్నారు. మనకు కావల్సిన పక్షులను ఆర్డర్స్‌పై తెప్పించి ఇస్తున్నారు. కుందేలు, తదితర చిన్నచిన్న జంతువులు కూడా లభిస్తున్నాయి. రీజనేబుల్ రేట్లలో బర్డ్స్ దొరుకుతున్నాయి.

– వెగ్గలం గోపి, సిరిసిల్ల

పక్షి ప్రేమికులు పెరుగుతున్నారు



జీవన విధానంలో వచ్చిన మార్పులతో జీవాలతో హాయిని కోరుకునే పక్షి ప్రేమికులు పెరుగుతున్నారు. సిరిసిల్లలో చాలా ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నాం. అన్ని పక్షుల్లో కంటే లవ్‌బర్డ్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. రూ.వందల్లోనే ధరలు ఉండటంతో అన్నివర్గాల వారు కొనడానికి ఇష్టపడుతున్నారు. మకావ్ అనే బర్డ్ మనుషుల్లాగే మాట్లాడుతుంది. దీని ధర రూ.లక్షల్లో ఉంటుంది. కావాలంటే ఆర్డర్‌పై తెప్పిస్తాం. ఫామ్స్‌లో పెంచే పక్షులు మాత్రమే అమ్ముతాం.

– వెంగల లత, సిరిసిల్ల

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



వేములవాడరూరల్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న విప్ ఆది



సిరిసిల్లటౌన్: జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- విప్ ఆది శ్రీనివాస్

వేములవాడరూరల్/సిరిసిల్లటౌన్/బోయినపల్లి/తంగళ్లపల్లి/ఇల్లంతకుంట/వేములవాడఅర్బన్/ముస్తాబాద్/కోనరావుపేట/చందుర్తి/గంభీరావుపేట/వీర్నపల్లి: నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాదాసు అనిల్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఆయా మండలాల్లోని కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్‌లు జయంత్‌కుమార్, శ్రీనివాస్, సురేశ్, ఎంపీడీవోలు రాజీవ్‌మల్హోత్ర, బీరయ్య, రాజేందర్, వాజిద్, ఎస్సైలు బి.రామ్మోహన్, గణేశ్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సిరిసిల్లటౌన్: జగ్జీవన్‌రామ్ జయంతోత్సవాల్లో బీఆర్ఎస్ నేతలు



చందుర్తి: తహసీల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

సేవా సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ జవాన్‌కు సన్మానం



జవాన్‌ను సన్మానిస్తున్న సేవా సంస్థ సభ్యులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ సేవా సంస్థ సభ్యులు రిటైర్డ్ మిలిటరీ జవాన్ పంతంగి రవిని శనివారం సన్మానించారు. శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు నిమ్మ నారాయణరెడ్డి, సంస్థ చైర్మన్ మోతె దేవిరెడ్డి, లద్దునూరి తిరుపతి, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు సన్మానం చేస్తున్న గ్రామస్తులు

ఆదర్శంగా నిలవాలి

కోనరావుపేట: యువత తోటివారికి ఆదర్శంగా నిలవాలని మాజీ సర్పంచ్ మల్యాల దేవయ్య అన్నారు. నౌకాదళానికి ఎంపికైన కొండాపూర్‌కు చెందిన గొల్లపల్లి వివేకవర్ధన్, ఆర్మీకి ఎంపికైన పోచవేణి అభినయ్‌ను శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. శంకర్, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో శనివారం మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, వంగపెల్లి దేవరాజ్, కాసర్ల మల్లారెడ్డి, రావులపెల్లి మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి, బడే స్వామిదాస్, అంజి, గంగారాం, లింగంపెల్లి లక్ష్మి, బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, బట్టు రామచంద్రం, రాజయ్య, నర్సయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం



ముస్తాబాద్: అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



కోనరావుపేట: సుద్దాలలో పాదయాత్ర చేస్తున్న నాయకులు

ముస్తాబాద్/తంగళ్లపల్లి/కోనరావుపేట/చందుర్తి/గంభీరావుపేట: కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని జైబాపు, జై భీమ్ ముస్తాబాద్ ఇన్‌చార్జి నాగం కుమార్ అన్నారు. మండలంలోని మొర్రాయిపల్లెలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పాదయాత్రగా ఇంటింటా రాజ్యాంగ పరిరక్షణ గురించి వివరించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ, చింతలఠాణ, పద్మనగర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా నాయకుడు చిలుక రమేశ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

చరిత్రాత్మక నిర్ణయాలతో ముందుకు..

చరిత్రాత్మక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని రాజ్యాంగ పరిరక్షణ మండల కోఆర్డినేటర్ గడ్డం నర్సయ్య అన్నారు. శనివారం కోనరావుపేట మండలం మంగళ్లపల్లి, సుద్దాల గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయమని పార్టీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండలం దేవునితండా, సనుగుల, రామరావుపల్లె, కిష్టంపేట గ్రామాల్లో జై బాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో నిర్వహించిన పాదయాత్రలో ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, మండల అధ్యక్షుడు హమీద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా ఆఫీస్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మొహమ్మద్ హమీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్, కార్యదర్శి దాసరి వెంకటేశం, ఉపాధ్యక్షుడు దేవరాజు, కోఆర్డినేటర్ సాగర్, జిల్లా అడ్వైజర్ నల్ల రమేశ్, యూత్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ఆజార్, ఆడెపు వెంకటేశం తదితరులు ఎన్నికయ్యారు.

అంబేద్కర్ యువజన సంఘం..

గంభీరావుపేట: మండలకేంద్రంలోని దోసల గూడెంకాలనీ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోసల రాంచంద్రం, ఉపాధ్యక్షుడు దోసల రాజనర్సు, ప్రధాన కార్యదర్శి టేకుమల్ల స్వామి, కోశాధికారి తోడేటి చంద్రం, సలహాదారులు బరిగెల రాజు, బరిగెల సురేశ్, మద్దెల బాలరాజు ఎన్నికయ్యారు. వీరిని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం సత్కరించారు.

రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు

బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ గ్రామంలో శనివారం యువకులు పురాతన రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల నాటి ఆలయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. దయ్యాల కొమురయ్య, ఏనుగుల ప్రశాంత్‌కుమార్, సుంకపాక చక్రవర్తి, బొడ్ల మురళి, గొట్ల భూమయ్య, శ్రీనివాస్, తమ్మడి నవీన్, ఎండీ రహీమ్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక బస్టాండ్ ఆవరణలో యువకులు శనివారం బాటసారుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు తీవ్రం అయినందున చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు



కోనరావుపేట: పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కోనరావుపేట/గంభీరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి శనివారం ప్రారంభించారు. మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, నాయకులు బైరగోని సురేశ్, జింక వెంకటి, బోయిని నర్సయ్య, అనుపాటి బాపురెడ్డి, జిన్న అనిల్, అబ్బసాని రాములు, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, మల్లేశం, అభిషేక్, మోహన్, లింబయ్య తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేట మండలం నాగంపేటలో ఉపాధి నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు గంట అశోక్, కొక్కు దేవేందర్‌యాదవ్, రాజిరెడ్డి, కృష్ణకాంత్ యాదవ్, విఘ్నేశ్, రవీందర్, మోహన్, శ్రీశైలం, దేవరాజు, చంద్రం యాదవ్, సంతోష్, మాజీ సర్పంచ్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



బస్వాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

బోయినపల్లి/తంగళ్లపల్లి: బోయినపల్లి మండలం తడగొండ, స్తంభంపల్లి, రామన్నపేట, గుండన్నపల్లి, రత్నంపేట తదితర గ్రామాల్లో శనివారం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తంగళ్లపల్లి మండలం బస్వాపూర్, చిన్నలింగాపూర్ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

తంగళ్లపల్లి/గంభీరావుపేట/ముస్తాబాద్: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి, ముస్తాబాద్ మండలం మోహినికుంటలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. మాజీ సర్పంచ్ గొడిసెల నీరజ ఎల్లయ్య, పూర్మాని కనకలక్ష్మి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కర్నె బాలయ్య, తాటిపాముల శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, సాహెబ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణగౌడ్, బాబయ్య, స్కైలాబ్‌రెడ్డి, సాయిప్రేమ్, బండి పర్శరాములు, బాబు, బండి లక్ష్మీపతి, వారాల దేవయ్య, పల్లాటి సుధాకర్, స్వామి, ఖాసీమ్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం కిష్టపల్లిలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అధికారులు పనులు చేపట్టారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజుయాదవ్, నాయకులు వెంకట్‌రెడ్డి, పందిర్ల శ్రీనివాస్ పాల్గొనారు.

హనుమాన్ భక్తుల శోభాయాత్ర

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌లో శనివారం హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. ట్రాక్టర్‌లో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేసి గ్రామంలోని వీధులగుండా భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

'రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం'



సమావేశంలో రైతు సంఘం నాయకులు

చందుర్తి: ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మాత్రం మోసం చేసిందని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిలుక పెంటయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. రైతుబంధును మార్చి 31వరకు వేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇచ్చిన హామీని మరోమారు తప్పారని గుర్తు చేశారు. అలాగే రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేశామని చెప్పడం హాస్యాస్పదమని, చందుర్తి మండలంలోనే 450 మంది రైతులకు మాఫీ కాలేదని పేర్కొన్నారు. వరి కోతలు ప్రారంభమై పది రోజులు గడుస్తుందని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించి అండగా నిలవాలని కోరారు. రైతు సంఘం నాయకులు పెగ్గర్ల రమేశ్‌రావు, దుమ్ము అంజయ్య, నల్మాస్ రవీందర్‌రెడ్డి, దుద్దిల లచ్చిరెడ్డి, కొమ్ము శంకర్, సుద్దాల నర్సయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర రవాణాశాఖ సభ్యుడు సంగీతం శ్రీనాథ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక సీఎం రేవంత్‌రెడ్డిని కొనియాడారు. యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోప్ప దామోదర్, సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు పోగుల దేవరాజ్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పాతూరు శివగౌడ్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి, బూర అశోక్ తదితరులు పాల్గొన్నారు.